క్లుప్తంగా

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం అగ్నిమాపక శాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి నరేష్‌గౌడ్ అగ్నిప్రమాదాలపై వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. సిలిండర్, షాట్‌సర్క్యూట్ ద్వారా ఏర్పడే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే దగ్గరలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, డాక్టర్ భవాని, వైద్యసిబ్బంది శ్రీనివాస్, నర్సింహులు, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్‌లో మారుతీ నగర్‌లో బుధవారం ఉచిత పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి రమణ మాట్లాడుతూ గ్రామాల్లో పశువుల్లో గర్భకోశ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను రైతులకు వివరించారు. అనంతరం పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లింగప్ప, రామకృష్ణ, గోపాల మిత్ర హన్మంతురావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వనభోజనం



ధన్వాడ: మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వనభోజనం సందర్భంగా కోయిల్‌సాగర్‌ను సందర్శించి బోట్ రైడ్ చేశారు. బుధవారం కార్తీక మాసం వన భోజనంలో భాగంగా కోయిల్‌సాగర్ సందర్శన నిర్వహించిన్నట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. నిరంతరం తరగతి గదికి పరిమితమైన విద్యార్థులు ఈ విహార యాత్రలో ప్రాజెక్టు పరిసరాలను పరిశీలిస్తు కొత్త అనుభూతిని పొందారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్యనాయక్, పీడీ రాంమోహన్‌గౌడ్ విద్యార్థులకు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



మద్దూరు: మండలంలోని చింతల్‌దిన్నేలో ఆంజనేయులు అయ్యప్ప మాలధారుడి ఇంట్లో అయ్యప్ప పడిపూజ బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు.. అయ్యప్ప విగ్రహానికి పంచామృతాభి షేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప 18మెట్ల పూజ నిర్వహించి పడిని వెలిగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆయా గ్రామాల అయ్యప్పమాల ధారులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



కోస్గిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీధర్



కున్సీలో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ దయాకర్‌రెడ్డి తదితరులు

కోస్గి రూరల్: గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని తుది విడతగా విడుదల చేసిన ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అలస్యం చేయకుండా తమ దృష్టికి తేవాలని ఎంపీడీఓ శ్రీధర్ సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో అన్నిపార్టీల నాయకులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ఓటరు నమోదుకు దరఖాస్తులు చేసుకున్న అర్హులను ఓటరూ జాబితాలో చేర్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. తుది ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటరు జాబితాలను పరిశీలించి వాటిలో ఏమైనా తప్పిదాలు ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ కార్యదర్శిగాని, నేరుగా ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు, సూపరిండెంట్ తిరుపతయ్య, అఖిలపక్ష నాయకులు ఉన్నారు.

కృష్ణా: మండలంలోని కున్సీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓటర్ నమోదుపై అవగాహన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంతోషి, ఉపాధ్యాయులు నర్సింహులు, నరేందర్, రమేష్, ఉష, నాగేష్ పాల్గొన్నారు.

మద్దూరు: ప్రతి ఒక్కరూ 18ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మహేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక రివజన్ కార్యక్రమంలో భాగంగా నేటితో ఓటరు నమోదు చివరి రోజు, కాబట్టి అర్హులైన వారు బీఎల్‌ఓలు, ఆన్‌లైన్‌లోగాని ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు.

మెనూ తప్పనిసరిగా పాటించాలి



మరికల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ జమీల్



కొత్తపల్లిలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ నర్సింహారెడ్డి

మరికల్: మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ జమీల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట సామగ్రి, వంటగదిని పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని సిద్ధం చేసి వడ్డించాలన్నారు. కుల్లిన కూరగాయాలు, కాలం చెల్లించన నూనెలు, పప్పులను వినియోగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులను వంట చేస్తున్న ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రామన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రైతుల పక్షపాతి ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈనెల 30న మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు విజయోత్సవ పండుగకు నియోజకవర్గ రైతులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు, సన్నాలకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. రైతుల కోసం నిర్వహించే ఈ పండుగలో ప్రతి రైతు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, కట్ట సురేష్, రవికుమార్ పాల్గొన్నారు.

కరాటే పోటీలో విద్యార్థిని ప్రతిభ



మరికల్: ఇంటర్‌నేషనల్ ఇన్విటేషన్ కరాటే పోటీలో మండలానికి చెందిన విద్యార్థిని మొదటి స్థానం సాధించి ప్రతిభ కనబర్చడంతో ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు. బుధవారం మండలంలోని గౌతం మాడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని సరిత జిల్లా కేంద్రంలో జరిగిన 20వ ఇంటర్ నేషనల్ ఇన్విటేషన్ కరాటేపోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు.. కరస్పాడెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రినిపాల్ అనితతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ కురుమయ్య

నర్వ: విద్యార్థులు అపరిచిత వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. బుధవారం కల్వాల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో బాలికలపై ఈవ్‌టీజింగ్, శారీరక, మానసిక వేధింపులుంటే వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. సోషల్ మీడియాలో పరిచయాలపై అవగాహన కలిగించి స్వీయ రక్షణ చేసుకునేలా అవగాహన కల్పించారు. విద్యార్థులు నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఏకాగ్రతతో బాగా కష్టపడి చదవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల ప్రాణాలు పోతుంటే సోయి లేదా?

నర్వ: ప్రజాపాలన అంటూ పసి పిల్లల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వానికి సోయి లేదా అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మాగనూర్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారపదార్థాలను అందించక పోవడంతో ఇప్పటికే మూడు సార్లు విద్యార్థులు అస్వస్థకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపేద భావి విద్యార్థుల జీవితాలు ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోని విద్యార్థులను కాపాడాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మన్న, నాయకులు శంకర్, సుధీర్, జనార్దన్, శేఖర్‌యాదవ్, ఆంజనేయులు, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజల్లో గొప్ప ఆదరణ



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

నర్వ: ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలతో బీజేపీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని బీజేపీ నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం కల్వాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు.. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆన్‌లైన్ మొబైల్ ద్వారా సభ్యత్వ నమోదు చేయించుకుంటున్నారన్నారు. మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, అంజిరెడ్డి, గుండారెడ్డి, కిష్టప్ప, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దామరగిద్ద: మండల కేంద్రంలోని జీపీఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కవిత అండర్ –8 ఎస్‌జీఎఫ్ రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. కాగా బుధవారం క్లష్టర్ జీహెచ్‌ఎం అశోక్, ఎంఈఓ కృష్ణారెడ్డి, హెచ్‌ఎం అలివేలుమంగ, ఉపాధ్యాయులు అభినందించారు. డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోను రాణించాలని విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజ, విజయలక్ష్మి, రాణి, అంబరీష్, నాగేందర్, పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీఓకు వినతి పత్రానిస్తున్న దివ్యాంగులు

మరికల్: ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని సంక్షేమ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని ఎంపీఓ పావనికి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధనకోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం కరుణించడం లేదన్నారు. తమకు ఉచిత బస్సుపాస్‌తో పాటు నెలకు రూ. 6వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వికలాంగుల సంక్షేమ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పల్లెగడ్డ రాములు, ఉపాధ్యక్షుడిగా హన్మంతు, మల్లేష్, ఆశప్ప ఎన్నికయ్యారు.

వివరాలు సక్రమంగా నమోదు చేయాలి



వివరాలు నమోదును పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ మొగులప్ప

దామరగిద్ద: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, కులగణన వివరాలను తప్పులు లేకుండా సక్రమంగా నమోదు చేయాలని డీఆర్‌డీఓ మొగులప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్వే వివరాల నమోదునూ ఆకస్మికంగా పర్యవేక్షించారు. సర్వే పత్రాల్లో ఎన్యుమరేటర్లు అందించిన సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. మండలంలో చేపట్టిన సర్వే వివరాలు ఎంత నమోదు చేశారు నమోదు చేయాల్సిన కుటుంబాలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఏపీఓ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా భారతీయ కిసాన్ సంఘ్



నూతన కార్యవర్గంతో జిల్లా నాయకులు

దామరగిద్ద: భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి గుమ్మాడాల వెంకోబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సంజీవరాయ ఆలయ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు మొగులప్ప సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొనే ఎరువులు విత్తన కొరత విద్యుత్, సాగునీరు సదుపాయం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందించే మద్దతు ధర, వంటి సదుపాయాల కల్పనపై నిరంతరం పోరాడుతుందన్నారు. అనంతరం బీకేఎస్ మండల అధ్యక్షుడిగా మద్దెల్‌బీడ్‌కు చెందిన సుభాష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, మొగులప్ప, శరణయ్యస్వామి, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



రాష్ట్ర విద్యశాఖ డైరక్టర్‌కు విన్నవిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట: మాగనూర్ జెడ్పీ హెచ్‌ఎస్‌లో సంఘటనలో సస్పెండ్ అయినా ఎంఈఓ, ఇన్‌చార్జి హెచ్‌ఎంలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని తపస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర విద్యశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డిని కలిసి విన్నవించారు. జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉన్నందున అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను తీసుకోవాలని కోరారు. విన్నవించిన వారిలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి, నాయకులు భీంరెడ్డి, రామ్మోహన్, రవీందర్, రాకేష్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ కనెక్షన్ పునరుద్ధరిస్తాం



కళాశాల అధ్యాపకులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలకు త్వరలోనే మిషన్ భగీరథ పథకం కనెక్షన్‌ను పునరుద్ధరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కళాశాలకు గతంలో ఉన్న కనెక్షన్‌ను జిల్లా ప్రధాన స్టేడియం ఆర్చ్ నిర్మాణ సమయంలో తొలగించాల్సి వచ్చింది. దీంతో అప్పటి నుంచి తాగు నీటి సరఫరా కాకపోవడంతో విద్యార్థినులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తాజాగా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, అక్కడికి వెళ్లి పరిశీలించారు. వెంటనే తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.

మాజీ ఎమ్మెల్యే అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



ఊట్కూరు చెక్‌పోస్ట్ వద్ద రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు

మక్తల్/ ఊట్కూరు/ధన్వాడ: మాగనూర్ పాఠశాలలో విద్యార్థుల తీవ్ర అస్వస్థతకు నిరసనగా బుధవారం మక్తల్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పోలీసులు ధర్నా వద్దకు విచ్చేసి వారిని అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహగౌడ్, చిట్యాల్ మారుతిగౌడ్, రుద్రసముద్రం రామలింగం తదితరులు పాల్గొన్నారు.

- ఊట్కూరు చెక్‌పోస్ట్ వద్ద బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్నభోజనాన్ని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.
- కృష్ణాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడంతో అలర్ట్ అయిన పోలీసులు వారిని ఎక్కడికక్కడే అరెస్టుచేసి స్టేషన్‌కు తలించారు. బీఆర్‌ఎస్ నాయకులు శంకర్‌నాయక్, గిరీష్‌జ్యోషి, శేఖర్, నజీర్‌లను అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. వారి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

ధన్వాడ: మాగనూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన వారిని పరామర్శించడానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం తగదని బీఆర్‌ఎస్ నాయకులు ఖండించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సుధీర్‌కుమార్‌రావు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, భాను, రహీం పాల్గొన్నారు.



మక్తల్‌లో నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రయాణం.. ప్రమాదం

- ప్రధాన రోడ్లపై కల్వర్టులు, సూచికబోర్డులు కరువు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం
- పట్టించుకోని అధికారులు



వద్వాట్ గ్రామానికి వెళ్లే రోడ్డు ఇలా..

మాగనూర్: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అధికారుల అలసత్వంతో అవి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మండలంలోని ప్రధాన రోడ్లపై కల్వర్టులు, వంతెనలు నిర్మించకపోవడంతో పాటు ప్రధాన మలుపులో సూచికబోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

సూచిక బోర్డులు కరువు..

మండల కేంద్రం నుంచి మందిపల్లి రోడ్డుపై ఉన్న కల్వర్టుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డు గుండా మండలంలోని 10గ్రామాలతోపాటు కృష్ణా మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తోందోనని ప్రయాణికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టులు మంజూరు చేసి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి..

మండల కేంద్రం నుంచి నెరడగం, వడ్వాట్, మందిపల్లి ప్రధాన రోడ్లపై కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా వర్కూర్ నుంచి నెరడగం వెళ్లే రహదారిలో కల్వర్టులపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. నిధులు మంజూరు చేసి నూతన వంతెనల నిర్మాణం చేపట్టాలి.

– బసంత్‌రెడ్డి, గ్రామస్తుడు, వడ్వాట్

నివేదికలు పంపించాం..



ప్రస్తుతం ఆయా గ్రామాల రోడ్లువేసి ఐదు సంవత్సరాలు దాటింది. దీంతో వాటి మెయింటెనెన్స్ అనేది ఉండదు. ముఖ్యంగా రోడ్లు మొత్తం గుంతల మయంగా మారింది. అందుకోసమే రోడ్ల మరమ్మతు కోసం నివేదికలు పంపించాం. వాటితోపాటు ఈ పనులు కూడా చేపడుతాం.

– మారుతి, పీఆర్ ఏఈఈ, మాగనూర్